


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

17 వ వసంతంలోకి

శుక్రవారం 26 జూలై 2024 పేజీలు 8


# సీజనల్ వ్యాధులు...
# ఎదుర్కోవడానికి యంత్రాంగం సిద్ధం



- సీజనల్ వ్యాధులు సమర్థవంతంగా ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సమాయత్తమై పనిచేస్తుంది.
- రోగులకు మెరుగైన సేవలు అందించాలి.
- ప్రజా ఆరోగ్య రక్షణ పై వైద్య శిబిరాల ద్వారా నివారణ మార్గాలు అన్వేషించాలి.
- ఇంటింట సర్వే ద్వారా జ్వర పీడితులను గుర్తించి చికిత్సలు అందిస్తున్నాం.
- వ్యాధులు కాలాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్యాధికారులు తమ కర్తవ్యం బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నారు.
- పరిసరాల పరిశుభ్రతపై పగడ్బందీగా చర్యలు.
- వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రజలకు అందజేయు వైద్య సేవలు గురించి వివరించిన కలెక్టర్.
- రామాయణపేట మండలం సుతార్ పల్లి లో వైద్య శిబిరాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సమాయత్తమై పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.గురువారం రామాయంపేట మండలం సుతార్ పల్లి లో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామాయణపేట మండలంలో ప్రజలు సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారని క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్యాధికారులతో చికిత్సలు అందించడం జరుగుతుందని ప్రజలు ఎవరు అదే రేపడవద్దని చెప్పారు జ్వరాలు బారిన పడే ప్రజలకు రక్త నమూనాలను సేకరించి టెస్టుల ద్వారా వ్యాధుల నిర్ధారణకు వచ్చి తద్వారా చర్యలు చేపడతామని అన్నారు.రామాయంపేట మండలంలో ప్రజలకు టైఫాయిడ్ ఉన్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా తెలుసుకున్నట్లు చెప్పారు. వాటర్ శాంపిల్స్ కూడా తీసుకుని టెస్ట్ కు పంపించడం జరిగిందని చెప్పారు.

వివరాలు 5లో

# రుణమాఫీ ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని చర్యలు

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గురువారం రామాయంపేటలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి రుణమాఫీ ప్రక్రియ మరియు అమలు విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రుణమాఫీ ప్రక్రియలో భాగంగా ఎంత మందికి రుణాలు మంజూరైనవి, మంజూరైన రుణాలలో మళ్ళీ ఎంతమంది రెన్యువల్ చేసుకున్నారు, ఎంతమందికి రుణాలు తిరిగి మంజూరు చేశారు వంటి విషయాలను బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రుణమాఫీ కి సంబంధించి రైతులకు కలిగేటువంటి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని మరియు రైతులకు రుణమాఫీ సంబంధించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు స్వీకరించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

వివరాలు 5లో

# పటాన్‌చెరు మెట్రో విస్తరణకు...
# నిధులు కేటాయించడం హర్షనీయం

## : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; రాష్ట్ర బడ్జెట్ లో మియాపూర్ నుండి పటాన్చెరు వరకు మెట్రో రైలు విస్తరణకు నిధులు కేటాయించడం పట్ల పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభా అవసరాల కోసం మెట్రో రైల్ విస్తరణ అత్యంత అవశ్యకమని తెలిపారు. ఇందుకు అనుగుణంగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరితగతిన పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు.

# మిద్దె తోటను సందర్శించిన...
# మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి

- పచ్చదనంతో విరాజిల్లుతున్న మిద్దె
- దంత వైద్యున్ని అభినందించిన కమిషనర్
- మొక్కలను పెంచడం చాలా బాగుంది.
- ఇంట్లో వెలువడే చెత్త తో ఎరువులు తయారు చేయవచ్చు.
- హర్షం వ్యక్తం చేసిన దంత వైద్యుడు





వివరాలు 5లో

# బిసిలకు నిరాశ మిగిల్చిన రాష్ట్ర బడ్జెట్

- బడ్జెట్‌లో బిసిల ఊసే లేదు
- బిసిలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మొత్తం బడ్జెట్‌లో బీసీలకు నిరాశనే మిగిల్చిందని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్ 2లక్షల 91 వేల 159 కోట్లు కెటాయించారు కానీ రాష్ట్రంలో 55 శాతం జనాభా ఉన్న బీసీలకు కేవలం 9వేల 2 వందల కోట్ల రూపాయలు కెటాయించడం బీసీల దురదృష్టకరమన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో, కార్పోరేషన్ పదవులలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం పదవులు ఇవ్వలేదని ఆయన వాపోయారు. ఎన్నికల సమయంలో బీసీల ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీకి బీసీలు గుర్తుకు రావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీలపై కపట ప్రేమ ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పాటై 8 నెలలు గడుస్తున్నా కామారెడ్డి డిక్లరేషన్ హామీని మరిచి పోయారన్నారు. జనగణనలో బీసీ కుల గణన చేయడంలో విఫలమైందని అజయ్‌కుమార్ యాదవ్ విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి మండలం పరిధిలోని కూకట్పల్లి డివిజన్(పార్ట్), వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 28 మంది లబ్ధిదారులకు ఇరవై ఎనిమిది లక్షల మూడు వేల రెండు వందల నలబై ఎనిమిది రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్యలయంలో చెక్కుల రూపేణా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ రోజు 28 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని తెలియచేసారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని కొనియాడారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా ,మానవతా దృుఎక్పథంతో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ



పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దోమల నివారణకు అవగాహన కార్యక్రమం




హైదరాబాద్, మేజర్ న్యూస్; మన పరిసర ప్రాంతాల్లు పరిశుభ్రంగా వుంచుకోవటం ద్వారా దోమల భాద కొంతవరకు తగ్గించవచ్చని టి పి సి సి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి పేర్కొన్నారు. జిహెచ్ ఎంసీ కమిషనర్ సూచన మేరకు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం ప్రతి ప్రైవేటు, గవర్నమెంట్ స్కూలుకాలేజీ లలో దోమకాటు వ్యాధుల పై అవగాహన కార్యక్రమం చేపట్టాలని ఆదేశాలు ఇచ్చిన సంగతి తెల్సిందే. ఈ సందర్భంగా గురువారం ఖైరతాబాద్ డివిజన్లోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల( చింతల్ బస్తీ) లో అవగాహన కార్యక్రమం నివహించారు. దోమల నుండి రోగాలు మలేరియా, డెంగ్యూ, చికెన్ గూనియ, దోమ కాటు వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ, రోగాల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవాలన్నారు. వారానికి ఒకసారి మన ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, మన చుట్టూ ఉన్న వాళ్లను కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన, కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎంసీ -17, ఏఎంఒహెచ్-17, డీపీఓ, ఏఎంసీ, సిఓలు, కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు ,ఎంటమాలజి ఫీల్డ్ అసిస్టెంట్లు , అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ లు, సీనియర్ ఎంటమాలజిస్ట్ లు పాల్గొన్నారు

## చందానగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో

# ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యువలరీ షో





చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ లోని మల్ బార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో ఆర్టీస్ట్రీ బ్రాండెడ్ జ్యువలరీ షో ( విశిష్ట ఆభరణాల ప్రదర్శన) ను సినీ నటి శరణ్య ప్రదీప్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు చందానగర్ మల్ బార్ షాపులో ఈ విశిష్ట ఆభరణాల ప్రదర్శనను పసిడి ప్రియుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ ప్రదర్శనలో బంగారం, వజ్రాభరణాలు, జాతిరత్నాభరణాలను ఉంచనున్నట్లు చెప్పారు.అద్వితీయమైన కళానైపుణ్యతతో ఆభరణాలు ఆకట్టుకుంటున్నాయన్నారు.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో ఫైన్ ధృుఎవీకరించిన వజ్రాభరణాలు, వివాహాది శుభకార్యాల కోసం ఎరా అన్కట్ వజ్రాలతో పొదిగి ఉండి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మహిళల మనస్సును దోచుకుంటాయని నటి శిరీష చెప్పారు. 22 క్యారెట్ల పాత బంగారం మార్పిడిపై జీరో శాతం తగ్గింపును పొందే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్ బార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామి అభిషేక బ్రహ్మచారిని సత్కరించిన యువ చేతలన వ్యవస్థాపక అధ్యక్షులు రోహిత్‌సింగ్ పలువురు ప్రతినిధులు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః సకల జనుల క్షేమం,ప్రపంచ శాంతియే ధ్యేయంగా భాగ్యనగర్ పరిధిలోని పద్మారావునగర్‌లోగల కంచి కామకోటి శంకరాచార్యజీ స్కందగిరి మఠంల ఆగస్టు,11,12,13వ తేదిల్లో నిర్వహించబడే శ్రీవిద్యాకోఠి కుంకుమార్చన మహాయజ్ఞంను నిర్వహించేందుకు కాశీ క్షేత్రంనుంచి నగరానికి విచ్చేసిన స్వామి అభిషేక్ బ్రహ్మచారి స్వామివారిని, అఖిల పక్ష గోరక్షా మంచ్ జాతీయ అధ్యక్షులు ఠాకూర్ జైపాల్‌సింగ్ నాయల్,రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్, బి.జె.పి.నేత మురళీధర్‌రావు, మాజీ ఏమ్మెల్సీ రామచంద్రారావు, లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిధేష్ జాగిర్దార్, ఆల్ ఇండియా జూన్ మైనార్టీ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ముఖేష్ చౌహాన్,బి.జె.పి. ఐటి.సెల్ కన్వీనర్ జస్వంత్ జోటా, రామ్‌గోపాల్‌సింగ్, రోహిత్ సింగ్, తదితరులు కల్సి స్వామివారికి ప్రత్యేకంగా గోమాత మెమోంటోను అందజేసి,వారినుంచి తగిన ఆశీస్సులు తీసుకున్నారు.

## డ్రగ్స్ -మత్తు పదార్ధాలను నిర్మూలిద్దాం-భావితరాలకు బాటలువేద్దాం-ప్రజానాట్యమండలి



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః విద్యార్థులు,యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి,మంచి మార్గంలో మంచి అలవాట్లతో భావితరాలకు బాటలు వేయాలని భారత అభ్యుదయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేదవేందర్ అన్నారు. బుధవారం జియాగూడ దుర్గానగర్‌లోని భారత ఆభ్యుద య పాఠశాలలో ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఫోటో ఏగ్జిబిషన్‌ను ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు కూడా వదలకుండా చాక్లెట్ల రూపంలో డ్రగ్స్‌ను అంటిస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని, ఇలాంటి వారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కళ్యాణ్,నాయకుడు శ్రీశైలం, లావణ్య,సురేష్,స్కూల్ టీచర్లు జి.ఎస్. అజయ్‌కుమారి,కిషన్‌జీ, అంబుజ్‌పురానిక్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్,: ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా బస్తీలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గురువారం మూసాపేటలోని పలు అమ్మవారి ఆలయాలను స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, చున్ను పాషా, తూము సంతోష్ , నయీామ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నెల రోజుల్లో 345 మొబైల్ ఫోన్లు స్వాధీనం

## బాధితులకు అందజేసిన పోలీసులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : చోరీకి గురైన సెల్ఫోన్లను సైబరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిసిపిక్రైమ్స్ కె.నరసింహ పర్యవేక్షణలో ఐటి సెల్, సామాజిక బృాఎందం సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఇఐఆర్) పోర్టల్ను ఉపయోగించి 30 రోజుల్లో 345 మొబైల్ పరికరాలను విజయవంతంగా రికవరీ చేసింది. స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో డీసీపీ క్రైమ్స్ కె.నరసింహ గురువారం యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ క్రైమ్స్ కె.నరసింహ మాట్లాడుతూ.. నిత్యజీవితంలో మొబైల్ ఫోన్లు కీలకమని, ఎన్నో ముఖ్యమైన సమాచారం, జ్ఞాపకాలను కలిగి ఉంటారన్నారు. పోలీసులు రికవరీలో పట్టుదలతో ఉండాలని సూచించారు. దొంగిలించబడిన మొబైల్లు దుర్వినియోగం కాకుండా నిరోధించడానికి, పోగొట్టుకున్న మొబైల్ల వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్కు లేదా పోర్టల్ కి నివేదించాలని డీసీపీ సూచించారు. విజయవంతంగా మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న ఏసీపీ క్రైమ్స్ కళింగరావు, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ జగదీశ్వర్, ఐటీ సెల్ బృాఎందాన్ని డీసీపీ క్రైమ్స్ అభినందించారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్లు అందుకున్నవారు సంతోషంతో కృాఎతజ్ఞతలు తెలిపారు.సెల్ఫోన్లు పోగొట్టుకున్న వారు ఎన్సీఆర్పీ పోర్టల్లో కాని, 1930 నెంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

## దేశం పురోగతివైపు ప్రయాణించాలంటే మహిళలు స్వశక్తితో ఎదిగాలి : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

### కుత్బుల్లాపూర్ పట్టణ మహిళా సమాఖ్య నూతన అధ్యక్షురాలిగా ఇందిరా రెడ్డి ఎన్నిక

కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : మహిళలు స్వశక్తితో ఎదిగినప్పుడే ఆయా కుటుంబాలతో పాటు దేశం పురోగతివైపు ప్రయాణిస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ పట్టణ మహిళా సమాఖ్య నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన ఇందిరా రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ పట్టణ మహిళా సమాఖ్య నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన ఇందిరా రెడ్డిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ మహిళా సమాఖ్య సభ్యులు అందరూ కలిసికట్టుగా ఉంటూ సంఘం అభివృాఎద్ధికి కృాఎషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ పట్టణ మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు పద్మా గౌడ్, కార్యదర్శి సత్యవాణి, సంయుక్త కార్యదర్శి కుర్షీదా, కోశాధికారి శ్యామల,



డైరెక్టర్లు అనిత, ఎం.పద్మ, ఆసియా, లావణ్య, కల్పన, లలిత, మంగ, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో జపనీస్ టీకా కార్యక్రమం

### పాల్గొన్న కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

### వర్షాకాలంలో ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ అవసరం : కార్పోరేటర్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం జపనీస్ ఏన్సెఫలైటిస్ వ్యాక్సిన్ టీకా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని వర్షాకాలంలో ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ మార్పుల మూలంగా ఏర్పడే వైరస్‌ల నియంత్రణకు విద్యార్థులకు వ్యాక్సిన్ టీకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. జపనీస్ ఎన్సెఫాలిటిస్ వైరస్ అనేది డెంగ్యూ, ఎల్లో ఫీవర్, వెస్ట్ నైల్ వైరస్‌లకు సంబంధించిన ఫ్లేవి వైరస్, ఇది దోమల ద్వారా వ్యాపిస్తుందని, జపనీస్ ఎన్సెఫాలిటిస వ్యాక్సిన్ అనేది వైరస్‌ల నుంచి రక్షించే టీకా అని, 9 నెలల నుంచి 15 సంవత్సరాలు నిండిన వారికిఈయొక్క టీ వ్యాక్సిన్ టీకాను ఇస్తారని, దోమల వ్యాప్తి నివారణ చర్యలు చేపట్టి జ్వరాలు ప్రభావితం కాకుండా చూడాలని, దోమల ఆవాసాలను గుర్తించి వాటిని తొలగించే విధానం, పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని, దొమ తెరాల వాడకంపై ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన సాహెబ్‌నగర్ డాక్టర్ మౌనిక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినేష్, రాధాకృష్ణారెడ్డి, నాయకులు రాజ్‌కుమార్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సాకుతో పార్టీలు మారి ప్రజలను మోసం చేస్తున్నారు

## బిజెపి నేత కుమార్ యాదవ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అల్విన్ కాలనీ డివిజన్ పిజెఆర్ నగర్ కాలనీ లో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు కేశవరావు బిజెపి నాయకుల తో కలిసి బస్తి పర్యటన చేసి స్థానికంగా నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం స్థానికులతో కలిసి అక్రమ మంచినీటి కనెక్షన్లు తొలగించాలని వాటర్ వర్క్స్ డీజీఎం నాగ ప్రియ ని కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు పర్యటనలు తప్ప పరిష్కారం చేయట్లేదు అన్నారు. అభివృాఎద్ధి సాకుతో పార్టీలు మారి పబ్బం గడువుకోవడం తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదు అన్నారు. అలాగే ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్, ఎన్టీఆర్ నగర్, దత్తాత్రేయ కాలనీ తదితర కాలనీలలో కాసుల కి కక్కుర్తి పడి వాటర్ వర్క్ సిబ్బంది అదనపు అక్రమ మంచినీటి కనెక్షన్లను ఇవ్వడం వలన అందరికీ సరిపడా నీళ్లు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే అక్రమ కనెక్షన్లను తొలగించి సమృాఎద్ధిగా నీళ్లను అందించాలని డీజీఎం కోరారు. వారు కూడా సానుకూలంగా స్పందించారని అన్నారు. భవిష్యత్తులో మళ్లీ పునరావృాఎత్తం కాకుండా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ లైన్ల మరమ్మత్తులను కూడా వెంటనే చేపట్టి ప్రజలకు డ్రైనేజీ సమస్య ఉపశమనం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజు, శ్రీనివాస్, రఘు, శివాజీ, కవిత, అనిత, సురే,ష్ రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు..



# మాదాపూర్‌లో రేవ్ పార్టీ

### పోలీసులు అదుపులో 14 మంది యువకులు, ఆరుగురు యువతులు





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్లో రేవ్ పార్టీ కలకలం రేపుతోంది. సైబర్ టవర్స్ సమీపంలోని ఓ అపార్ట్మెంట్లో రేవ్ పార్టీ నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న తెలంగాణ టాస్క్ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేశారు. మొత్తం 14 మంది యువకులు, ఆరుగురు మహిళలను పోలీసులు అదువులోకి తీసుకున్నారు. ఈ రేవ్ పార్టీని ఐదుగురు నిర్వహించారని.. వారిపై కేసు నమోదు చేశారు. మిగిలిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఇందులో కొందరు డ్రగ్స్ సేవించినట్లుగా కూడా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రేవ్ పార్టీలో ఒక గ్రాము కొకైన్, రెండు గ్రాముల ఎండీఎంఏ, 0.84 గ్రాముల ఓజీ ఖుష్, ఇతర మాదకద్రవ్యాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బేగంపేట ప్రాంతానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి నాగరాజు అనే వ్యక్తితోపాటు, మరో రియల్ ఎస్టేట్ వ్యక్తి సాయి కుమార్, పలువురు బీటెక్ స్టూడెంట్స్ కలిసి ఈ ఈవెంట్ ప్రమోటర్ కిషోర్ ను అదువులోకి తీసుకున్నట్లుగా పోలీసులు తెలిపారు.

## బోనాల జాతరకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి యూత్ సభ్యలతో కలిసి ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానందను అలాగే ఎమ్మెల్సీ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి నిజాంపేట్ లో ఆదివారం జరిగే బోనాల ఉత్సవాలకు అలాగే సోమవారం జరిగే రాజీవ్ గృాఎహకల్పలో తొట్టెలు వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేయాలని ఆహ్వాన పత్రికలను అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ వేడుకలు అని, భక్తికి భక్తి ఆరోగ్యానికి ఆరోగ్యం బోనాలు పండుగ అని తెలిపారు. బోనాల సందర్భంగా ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దశరథ్, ప్రవీణ్, చరణ్, ఉమా శంకర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## పైనీరు ముత్యాలమ్మ దేవాలయం

# ఘనంగా ఘటాల ఊరేగింపు



చార్మినార్, మేజర్ న్యూస్: దూద్ బౌలి పైనీరు ముత్యాలమ్మ దేవాలయంలో గురువారం సాయంత్రం ఘనంగా ఘటాల ఊరేగింపు జరిగింది. ఆలయ అధ్యక్షులు దోరేటి ఆనంద్ గుప్తా, ప్రధాన కార్యదర్శి నరసింహ రావు, వెంకటాచలం ముదిరాజ్ ఆధ్వర్యంలో బహదూర్ మల్లన్న స్వామి దేవాలయం వద్ద నుండి ప్రారంభమై కామాటిపు రా, మహారాజ్ మీదుగా దేవాలయానికి చేరుకుంది అనంతరం అక్కడ ఘట ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు వివిధ సాంస్కృాఎతిక కార్యక్రమాలు కళాకారులచే నిర్వహించబడిన నృాఎత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి

సూర్య

శుక్రవారం 26
జూలై 2024

## మాదిగల మహా ధర్నా జయప్రదం చేయాలి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : హలో మాదిగ చలో ఢిల్లీ ఆగస్టు 9న మాదిగల మహా ధర్నా విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం సిద్దిపేట పాత బస్టాండ్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆగస్టు 9న నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పిందన్నారు. ఎస్సీలను ఏబిసిడిలుగా విభజిస్తామని మాదిగ దండోరా సభలకు బిజెపి అగ్రనాయకత్వం వచ్చి ప్రకటించిందని తెలిపారు. ఎస్సీలలో 59 కులాలు రిజర్వేషన్ సమాన పంపిణీ జరపాలని బిజెపి పార్టీ కట్టుబడి ఉందని చెప్పి, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఒక దశాబ్దం కాలం పరిపాలించిన ఎస్ సి వర్గీకరణ చేయలేక పోయిందని మండి పడ్డారు. మాదిగ మాదిగ ఉపకులాల ప్రజల ఓట్ల మీద ఉన్న ప్రేమ ఎస్ సి వర్గీకరణ పై చూపలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల మాదిగ మాదిగ కులాల ప్రజలు విద్యా, ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాలలో పూర్తిగా అన్యాయం గురవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ లో జరిగిన మాదిగ దండోరా సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ ప్రకటన చేయకుండా, కమిటీ వేస్తామని మోసం చేశారన్నారు. 29 సంవత్సరాల వర్గీకరణ కోరిక నెరవేరుతున్నదని కోట్లాదిమంది మాదిగ మాదిగ ఉపకులాలను నిరాశ పరిచిందన్నారు. గతంలో వేసిన కమిషన్ (కమిటీ) లోకూర్ కమిషన్, రాంచందర్ రాజ్ కమిషన్, ఉషా మెహ్రా కమిషన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాదిగ మరియు ఉప కులాల ప్రజలకు రిజర్వేషన్ ఫలాలు అందడం లేదని వీరినీ ఎబిసిడిలుగా విభజించాలని పూర్తి నివేదికను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మతి భ్రమించి మాదిగలను, మాదిగ ఉపకులాల ప్రజలను మోసం చేసే ప్రకటన చేశారన్నారు. ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. రాష్ట్ర కార్యదర్శి సిద్ధిని రాజ మల్లయ్య మాదిగ, రాష్ట్ర సహాయ కార్యదర్శి బొంబాయి వెంకన్న మాదిగ, జిల్లా అధ్యక్షులు లింగాల కృష్ణ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు జంగాపల్లి సాయిలు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ ప్రశాంత్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి లింగాల స్వామి మాదిగ, జిల్లా కార్యదర్శి కాసర్ల నర్సింలు మాదిగ, జిల్లా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు లింగాల మహేష్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు బాలి గారి కృష్ణ మాదిగ, జిల్లా మాజీ టెలికం బోర్డ్ మెంబర్ వేముల సుధీర్ మాదిగ, సిద్దిపేట మున్సిపల్ అధ్యక్షులు డప్పు ఎల్లన్న మాదిగ, హౌసింగ్ బోర్డ్ ఇన్చార్జి ఎల్లన్న మాదిగ, తొగుట మండల అధ్యక్షుడు రాంపురం రమేష్ మాదిగ, మిరుదొడ్డి మండల అధ్యక్షుడు ఏర్రోల నరసింహులు మాదిగ, జిల్లా కమిటీ నాయకులు దండు రాజు మాదిగ, జాంగిర్ మాదిగ, డానియల్ మాదిగ, రమేష్ మాదిగ, డేవిడ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# 100రోజుల స్పెషల్ అవగాహన

## కార్యక్రమంనిర్వహించిన జిల్లా సంక్షేమ అధికారి శారద

### మహిళలకు గల చట్టాల గురించి అవగాహన కల్పించిన సి ఐ శ్రీవాస్..



దుబ్బాక మేజర్ న్యూస్: మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, మిషన్ శక్తి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా సంక్షేమ అధికారి శారద నేతృత్వంలో 100రోజుల స్పెషల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పిలకు, సంఘం సభ్యులకు మహిళలకు గల హక్కులు చట్టాలు సామాజిక సమస్యల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ వనిత భూమి రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ హాజరైయ్యారు. దుబ్బాక ప్రాజెక్టు సీడీపీఓ జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ మెప్మా సి ఓ ఆర్పీలు,గ్రూప్ సభ్యులు జెండర్ స్పెషలిస్ట్ లు పాల్గొన్నారు. సమావేశంలో ముఖ్య అతిథులు మహిళలకు గల చట్టాలు, హక్కుల గురించి, మహిళలకు పిల్లలకు అందుబాటులో ఉన్న మహిళ హెల్ప్ లైన్ సఖి సేవల గురించి, పిల్లల హెల్ప్ లైన్ 1098 సేవల గురించి, బాల్య వివాహాల వల్ల జరిగే సమస్యల గురించి ఉద్దేశించి మాట్లాడారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మహిళలు సమాజంలోని సభ్యులు తమ హక్కులు చట్టాల గురించి, అందుబాటులో ఉన్న సహాయక సేవల గురించి అవగాహన పొందరని తెలిపారు.

## దుద్దెడలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి చక్రపాణిల నేతృత్వంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పనులను నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 6:00 గంటల నుంచి తడి చెత్త ,పొడి చెత్త సేకరించడం, మురికి కాలువలు ,రోడ్లు, ప్రభుత్వ సంస్థలలో శుభ్రం చేయడం, వీధిలైట్లు నిర్వహణ చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి చక్రపాణి మాట్లాడుతూ.. ప్రజలుసాధ్యమైనంత మేరకు ప్లాస్టిక్ను తక్కువగా వాడాలని, మురికి కాలువల లో చెత్త వేయవద్దని, చెత్త సేకరించే పారిశుద్ధ కార్మికులకు తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని కోరారు. గ్రామస్తుల సంపూర్ణ సహకారంతోనే గ్రామంలో సంపూర్ణ పారిశుద్ధం సాధ్యమవుతుందని తెలిపారు. వర్షాకాలం కావడం వల్ల వ్యాధులు ప్రభులే అవకాశం ఉన్నందున ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు.



## ఆగస్టు ఐదులోపు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని



కొండపాక మేజర్ న్యూస్ : మండలంలోని రైతులు కొత్త పాస్ బుక్కులు కలిగిన వారు ఆగస్టు 5వ తేదీ లోపు రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని తెలిపారు జూన్ 28వ తేదీ వరకు పట్టా బుక్కు వచ్చిన వారు మాత్రమే దరఖాస్తు అర్హులని వార్త తెలిపారు గతంలో బీమా చేసుకున్న రైతులు కూడా చేర్పులు మార్పులు చేసుకునే అవకాశాలు ఈనెల 30 వరకు అవకాశం ఉందని ఆమె తెలిపారు ఆధార్లో మార్పులు గాని నామిని విషయంలో మార్పులు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఆమె తెలిపారు దరఖాస్తు చేసుకోవడానికి రైతులకు కావాల్సిన దస్తావేజులు దరఖాస్తు దరఖాస్తు ఫారం రైతు పట్టా పాస్బుక్ లేదా తాసిల్దార్ గారితో డిజిటల్ సంతకమైన పేపర్ రైతు ఆధార్ కార్డు నామిని ఆధార్ కార్డు మైనర్ ఆయనతో వీరి ఇద్దరి ఆధార్ కార్డు జిరాక్సు ఏ ఈ ఓ సమక్షంలో దరఖాస్తు మీద సంతకం చేసి ఇవ్వాలి దరఖాస్తు చేసుకోవాల్సిన రైతులు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు వయసు కలిగిన రైతులు మాత్రమే బీమా చేసుకోవాలని వారు తెలిపారు.

## ప్రమాదం లో పుల్కల్ మండలానికి చెందిన ముగ్గురు యువకులు మృతి

### మృతి చెందిన ఘటనపై మంత్రి దిగ్భ్రాంతి వ్యక్తం



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి దగ్గరలోని కంది తునికిళ్ల వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం లో పుల్కల్ మండలానికి చెందిన ముగ్గురు యువకులు మృతి చెందిన ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సంగారెడ్డి వద్ద 161 వ జాతీయ రహదారిపై ఆందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండలం గంగోజుపేటకు చెందిన సందీప్, నవీన్, గోనీగులూరు గ్రామానికి చెందిన అభిషేక్ లు కంది అక్షయపాత్రలో పనిచేస్తున్నటువంటి ముగ్గురు యువకులు బైక్ పై డ్యూటీకి వెళుతున్న క్రమంలో సంగారెడ్డి సమీపంలో వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందడం బాధాకరమన్నారు. మృతి చెందిన యువకులకు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటనే పోస్టుమార్టం నిర్వహించాలని ఆస్పత్రి సూపరినీటినీడెంట్ గారిని ఆదేశించారు. మృతి చెందిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. ప్రభుత్వ పరంగా వారి కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రుణమాఫీ ప్రక్రియ ను పర్యవేక్షించిన జిల్లా వ్యవసాయ అధికారి

కొండపాక మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దెడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్లో వ్యవసాయ రుణాలను గురువారం మహేష్ రుణమాఫీ ప్రక్రియలు పర్యవేక్షించారు 2024 సంవత్సరంలో రైతులకు ప్రభుత్వం చేసే రుణమాఫీ ప్రక్రియను మహేష్ బ్యాంకు జిల్లా మేనేజర్ హరిబాబు బ్యాంకులు సందర్శించి రైతు చింతల సుధాకర్ కు 68 వేల మాఫి డబ్బులు రైతుకు అందించారు ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవిశంకర్ కొండపాక మండలం వ్యవసాయ అధికారి ప్రియదర్శిని విస్తరణ అధికారి మౌనిక రైతులు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# సీజనల్ వ్యాధులు...

## ఎదుర్కోవడానికి యంత్రాంగం సిద్ధం



మొదటిపేజీ తరువాయి...

రేపు శుక్రవారం జిల్లాలో ఫ్రైడే ఫ్రైడే చేపడుతున్నట్లు వివరించారు శనివారం ప్రత్యేక గ్రామసభ శానిటేషన్ పై నిర్వహిస్తున్నట్లు చెప్పారు అన్ని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు ఫ్రైడే డ్రైడేలో పాల్గొనాలని వివరించారు. జిల్లాలో ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పై దృష్టి సారించాలని నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని చేతులు సబ్బుతో శుభ్రంగా కడుకోవాలని ప్రభుత్వ యంత్రాంగం తరపున సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను రక్షించడానికి పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు జ్వర పీడితులు ఇంటింటా సర్వేలో భాగంగా ఆశ, ఏఎన్ఎం ,మెడికల్ ఆఫీసర్ సమన్వయంతో నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల రక్త నమూనాల ద్వారా వ్యాధుల తీవ్రతను బట్టి జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేసి చికిత్సలు అందిస్తామన్నారు.

జిల్లాలో డెంగ్యూ కేసులు తక్కువగా ఉన్నాయని, దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వానికి మెడికల్ సిబ్బందికి పంచాయతీ అధికారులకు ప్రజలు సహకారం అందించాలన్నారు ప్లేట్లెట్స్ తగ్గితే డెంగ్యూ అని ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని ప్రజారోగ్య రక్షణ పై వైద్య ఆరోగ్యశాఖ శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి శ్రీరామ్ సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.


# కడవేరు రోడ్డుపై కల్వర్టు బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలి



చేర్యాల/మేజర్ న్యూస్ధౌా మండల కేంద్రం నుండి కడవేరుగు గ్రామానికి వెళ్లే బీటీ మార్గంలో కడవేరుగు గ్రామానికి చెందిన ఓ చెరువు నిండి మత్తడి నీరు ప్రవహిస్తూ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ జనగామ డిసిసి అధ్యక్షులు కుమ్మరి ప్రతాపరెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కడవెరుగు గ్రామ శివారులోని చెరువు నిండి మత్తడి నీరు ప్రవహించి రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జి డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. చేర్యాల ప్రాంతం నుండి ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట మరియు జగదేవ్పూర్ నుండి హైదరాబాదుకు నిత్యం వాహనదారులు ప్రయాణిస్తారని అన్నారు. రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండల కేంద్రానికి నిత్యవసర పనులరిత వెళ్లడానికి వర్షాకాలం వచ్చిందంటే రోడ్ మార్గం పూర్తిగా స్తంభించి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. విద్యార్థులు కళాశాలలకు పాఠశాలలకు వెళ్లాలంటే రవాణా మార్గం సరిగా లేక బస్సులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో పోతిరెడ్డిపల్లి పెద్దరాజుపేట నాగపరి శభాష్ గూడెం గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వెళ్లి పనులు చేసుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత అధికార పార్టీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రెండుసార్లు శంకుస్థాపన చేసిన అవి నీటి మీద రాతలుగా మారిపోయాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గూడెపు మహేష్ ఆరుట్ల వినీత్ రమేష్ తదితర ఐదు గ్రామాల అధ్యక్షులు బాలచంద్ర వెంకటస్వామి డేవిడ్ బాబు బాలయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ తెలంగాణ ఆత్మగౌరవన్ని చాటింది

### దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు భాగంగా గురువారం రోజున ప్రవేశ పెట్టిన బడ్జెట్ వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీటవేయడము రైతుల్లో ఆనందోత్సవం నింపింది ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని సమన్వయ న్యాయంతో బడ్జెట్ ను ప్రవేశపెట్టడం చాలా సంతోషమని ప్రజలు నేటి ప్రజాపాలన విధానాన్ని కోరుకుంటున్నారు గత ప్రభుత్వం వాళ్లు మాట్లాడే మాటలు వింటే ఊసరవెల్లి సైతం భయపడుతుందన్నారు. అభివృద్ధికి సహకరించాల్సింది పోయి ఇష్ట అనుసారంగా మాట్లాడడం సిగ్గుచేటని ఇకనైనా మీ వంకర బుద్ధిని మానుకొని ప్రజలకు సేవ చేసి మీరు చేసిన పాపాలను పారుదోలుకోవాలని హెచ్చరించారు.

# మిద్దె తోటను సందర్శించిన...

## మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి



మొదటిపేజీ తరువాయి...

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని ప్రముఖ దంత వైద్యుడు డా.స్వామి ఇంటి మిద్దెపై పెంచుతున్న మిద్దె తోటను మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి గురువారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిద్దె మీద పచ్చదనం విరాజిల్లుతున్నట్లుందన్నారు. ఉద్యానవనాలను నేలపై కాక భవనాలపై, ఇళ్ళ పైకప్పు పై పెంచే విధానమే మిద్దె తోట అని దీన్నే టెర్రేస్ గార్డెన్ లేదా డాబా ఉద్యాన వనం అని కూడా అంటారని అన్నారు. ఈ విధానంలో సాధారణంగా పూల మొక్కలను, పంటలను పెంచుతారన్నారు. ఒక వైపు దంత వైద్యుడిగా సమయం దొరకనప్పటికీ స్వచ్ఛ బడిలో స్వచ్ఛందంగా మొక్కలను పెంచడం మరియు ఇంటి మిద్దె పైన మొక్కలను పెంచడం పట్ల కమిషనర్ వారిని అభినందించారు. నాణ్యమైన , ఆరోగ్యకరమైన కూరగాయలు, పండ్ల మొక్కలకు ఎటువంటి రసాయన ఎరువులు వాడకుండా మంచి ఫలసాయాన్ని పొందొచ్చన్నారు.

మిద్దె పై సుమారు 250 కి పైగా పూలు,పండ్ల మొక్కలు,కాకర, ఉసిరి,కేశవర్ధిని, మహబలోం,ఏకబిలం, గంధ కర్పూరం వంటి ఇతర రకం మొక్కలను పెంచడం బాగుందన్నారు. అంతేకాకుండా వినూత్న రకమైన కుండీలను ఏర్పాటు చేసి అందులో మొక్కలను పెంచటం మరియు ఇంట్లో వెలువడే తడి చెత్త ద్వారా ఎరువును ఇంట్లోనే తయారు చేయటం తయారైన ఎరువును మిద్దె తోటలోని మొక్కలకు వాడటాన్ని అభినందించారు. మిద్దె తోటను సందర్శించడం వలన మమ్మల్ని కూడా ఎంకరేజ్ చేసినట్టుందని కమిషనర్ సందర్శించడం పట్ల డాక్టర్ స్వామి హర్షం వ్యక్తం చేశారు. కమిషనర్ వెంట మాధవి (సానిటరీ ఇన్స్పెక్టర్) పాల్గొన్నారు.

# 12వ వార్డులో అమ్మవారికి బోనాల సమర్పణ



అందోల్ మేజర్ న్యూస్ : ఆషాడం మాసం పురస్కరించుకొని అందోల్, జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో కొరబోయిన నాగరాజ్ (నాని) ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వులువల సత్తయ్య, వులువల రమేష్, నర్ర భీమ్ రాజ్, వులువల శివకుమార్, బందిగి శ్రీనివాస్ ,నర్ర సురేష్, అల్లె రాకేష్, వు రవీందర్, ఉలువల పరుశురాం, మహేందర్, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# రుణమాఫీ ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని చర్యలు

**మొదటిపేజీ తరువాయి...** అదేవిధంగా రుణమాఫీ ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, సకాలంలో రుణాలు అందుతున్నయ, బ్యాంకు అధికారుల నుండి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా మరియు వరి నాట్లు పడుతున్నాయా రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయా వంటి విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి రుణమాఫీ ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని వ్యవసాయ శాఖ మరియు సహకార శాఖ బ్యాంకు అధికారులతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగవంతంగా రుణమాఫీ ప్రక్రియ జరిగేందుకు పంట రుణాలను త్వరితగతిన రెన్యువల్ చేసేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని అన్నారు. రైతులకు రుణమాఫీ సంబంధించి ఎలాంటి సందేహాలు సమస్యలు ఉన్న నేరుగా వ్యవసాయ శాఖ మరియు బ్యాంకు అధికారులను సంప్రదించాలని చెప్పారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీకి సంబంధించిన డబ్బులు వారి అకౌంట్లో జమ చేయబడుతాయని రైతుకు ఎలాంటి సందేహాలు ఉన్న వారి ఆధార్ వివరాలు తెలియజేసి వ్యవసాయ శాఖ ద్వారా రూపొందించినటువంటి రుణమాఫీ వెబ్సైట్ నందు వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా తెలుసుకోవచ్చని రైతులకు సూచించారు. రామయంపేట మండల వ్యాప్తంగా మొదటి విడతగా లక్ష రూపాయలు లోపు వంట రుణం కలిగిన రైతులు మండల వ్యాప్తంగా 2613 మంది రైతులకు గాను వివిధ బ్యాంకుల ద్వారా 13.61కోట్ల రూపాయలు విడుదల చేయగా అందులో 2599 మంది రైతుల ఖాతాల్లో 13.57 కోట్ల రూపాయలు జమ చేయబడినవి అన్నారు. వివిధ సాంకేతిక కారణాలవల్ల 14 మంది రైతులకు సంబంధించి 0.04కోట్ల రూపాయలు జమ కావాల్సి ఉందని వివరించారు. జిల్లావ్యాప్తంగా మొదటి విడతగా లక్ష రూపాయలు లోపు పంట రుణం కలిగిన రైతులు జిల్లా వ్యాప్తంగా 47 978 మంది రైతులకు గాను వివిధ బ్యాంకుల ద్వారా 238.81 కోట్ల రూపాయలు విడుదల చేయగా అందులో 47611 మంది రైతుల ఖాతాల్లో 237.5 కోట్ల రూపాయలు జమ చేయబడినవి పేర్కొన్నారు. వివిధ సాంకేతిక కారణాలవల్ల 362 మంది రైతులకు సంబంధించి 1.3 కోట్ల రూపాయలు జమ కావాల్సి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ నారాయణ బ్యాంకు మేనేజర్ నందకిషోర్ తో పాటుగా వ్యవసాయ విస్తరణ అధికారి రాజు మరియు బ్యాంకు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించడంపై హర్షం

- కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలి
- సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ మహానగర సమగ్రాభివృాఎద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో రూ.10 వేల కోట్లు కేటాయించడంపై సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, పాతబస్తీ మెట్రో రైల్ జేఏసీ నేత ఈ.టి. నరసింహ హర్షం వ్యక్తం చేసారు. ఇందులో శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో రైల్ విస్తరణకు రూ. 100 కోట్లు, మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ కు రూ. 1500 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ కు రూ.1525 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్ కు రూ. 200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ కు రూ. 500 కోట్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స కు రూ. 3,385 కోట్లు, హైడ్రా కు రూ. 200 కోట్లు కేటాయించడంతోపాటు హైదరాబాద్ పాతబస్తీ మెట్రో రైల్ విస్తరణకు రాష్ట్ర బడ్జెట్ లో రూ.500 కోట్లు కేటాయించడం శుభపరిణామం అని తెలిపారు. కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేసి పూర్తి స్థాయిలో సద్వినియోగం అయ్యేలా చెర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ను కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాతబస్తీ మెట్రో రైల్ విస్తరణకు బడ్జెట్ లో నిధులు కేటాయించి, పనులు చేపట్టాక పాతబస్తీ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. పాతనగరం అభివృాఎద్ధిని కాంక్షిస్తూ కేటాయించిన మెట్రో రైల్ నిధులను తక్షణమే విడుదల చేసి, యుద్ధప్రాతిప దికన పనులు చేపట్టి, ఏడాదిలోపు పూర్తి చేసి, పాతబస్తీ ప్రజలకు మెట్రో రైల్ సేవలను అందుబా టులోకి తీసుకరావాలని ఈ.టి. నరసింహ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

## ఎంబీసీ చైర్మన్‌ను కలిసిన తెలంగాణ వీరభద్రీయ(వీరముష్టి) కేంద్ర సంఘం సభ్యులు





హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ ఆధ్వర్యంలో డి ఎస్ ఎస్ భవన్ హైదరాబాద్ నందు అత్యంత వెనుకబడిన కులాల సంక్షేమ మరియు అభివృాఎద్ధి సమావేశం లో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ , కె. అలోక్ కుమార్ (సీఈవో) లను మర్యాద పూర్వకంగా కలుసుకున్న తెలంగాణ వీరభద్రీయ(వీరముష్టి) కేంద్ర సంఘం సభ్యులు ఈ సందర్భంగా ఎంబీసీ కులాల స్థితి గతులు తెలుసుకొని వారి యొక్క డిమాండ్స్ మరియు వారి జీవన శైలిని ప్రభుత్వం దృాఎష్టికి తీసుకెళ్లి వారికీ సరైన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అనంతరం తెలంగాణ వీరభద్రీయ(వీరముష్టి) కేంద్ర సంఘం అధ్యక్షుడులు కాటపల్లి . వీరాస్వామి , ప్రధాన కార్యదర్శి చెవ్వ కొండయ్య , కోశాధికారి కాటపల్లి రవికుమార్ , కార్యదర్శి కడెం జంగయ్య , జాతీయ సంఘం కోశాధికారి కాటపల్లి గండిస్వామి , అధికార ప్రతినిధులు కాటపల్లి ఎల్లేష్ (ప్రెస్) చెవ్వ చిత్తరంజన్ మరియు చింతల్ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి గంగాధర్ , లు ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ , కె. అలోక్ కుమార్ (సీఈవో) కు శాలువతో సన్మానం చేసి కేంద్ర కమిటీ గోల్డెన్ జూబ్లీ సావనీర్ వీర విజయం సంచికను అందచేశారు.

## పార్టీ కోసం కష్టపడే వారికి పదవులు దక్కుతాయి : వడ్డేపల్లి రాజేశ్వర రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా సీనియర్ నాయకులు వీరమల్ల కేశవరావు నియమితులైన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు కేశవరావుని శాలువతో సత్కరించారు. తదనంతరం వారు మాట్లాడుతూ ఓబీసీల అభ్యున్నతో పాటుపడుతూ పార్టీ యొక్క పటిష్టతకు అందరం కృా ఎషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు దానబోయిన నర్సింగరావు, దుర్గా ప్రసాద్ రావు, శంకర్ రెడ్డి, ఫణి కుమార్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు..

## 27న శనివార శ్రీ కంతమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మన్సురాబాద్ శ్రీ కంతమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలను 27వ తేదీ శనివారం మధ్యాహ్నం నిర్వహిస్తున్నట్లు మన్సురాబాద్ గౌడ సహకారం సంఘం అధ్యక్షులు, కంతమహేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి శ్రీధర్ గౌడ్ తెలిపారు. బోనాల పండుగను పురస్కరించుకొని ఆలయ వద్ద భక్తులకు అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు. పరిసర కాలనీల గౌడ కులస్తులు,మన్సురాబాద్ గౌడ కుల సభ్యులు పెద్ద సంఖ్యలో స్వామివారికి బోనాలు సమర్పించి స్వామివారి కృాఎపకు పాత్రులు కావాలని కోరారు. ఈ బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి,మ దుయాష్కి గౌడ్ జిహెచ్ఎంసి బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సిం హారెడ్డి,చింతల అరుణ సురేందర్ యాదవ్ పలు రాజకీయ ప్రముఖులు హాజరవుతున్నట్లు శ్రీధర్ తెలిపారు.

## భాగ్యశ్రీలో నూతన కలెక్షన్స్ ఆవిష్కరణ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరంలో నీ జూబ్లీహిల్స్ రోడ్ నెం.36లో నూతనంగా నెలకొల్పిన భాగ్యశ్రీ జ్యువెలర్స్లో ఆషాడ మాసం సందర్భంగా ప్రత్యేక కలెక్షన్స్ను ప్రదర్శిస్తున్నట్లు భాగ్యశ్రీ జ్యువెలర్స్ అధినేత రోహిత్ గుప్తా తెలిపారు. గురువారం స్టోర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన బంగారు, వజ్రాభరణాలను ప్రదర్శించారు. ఆషాడం మాసం సందర్భంగా బ్రైడల్వేర్తో పాటు వెడ్డింగ్ కలెక్షన్ను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మొన్నటి బడ్జెట్లో బంగారం, వెండిపై సుంకాన్ని తగ్గించడం మంచి పరిణామమని చాలా మంది వినియోగదారులు బంగారాన్ని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు సుంకం తగ్గడం వల్ల చాందిపై ఆర్థిక భారం తగ్గుతుందని ఆయన అన్నారు.

## వేడుక



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎ. పద్మచారీ హనారరీ ఛైర్మన్ జన్మదిన వేడుకలు జరిగాయి . అలుపెరుగని-పోరాట యోధుడు పద్మాచారి దశాబ్ద కాలంగా తెలంగాణ ఉద్యోగుల సంఘానికి అధ్యక్షులుగా పద్మాచారి ఉద్యోగులకు చేసిన సేవలు మరువలేనివి. ఏ చిరు ఉద్యోగికి ఆపద వచ్చిన ఆపద్బాంధవుడిలా ముందుండి సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాడే యోధుడు. రెండు సంవత్సరాల క్రితమే పద్మాచారి పదవీ విరమణ పొందారు . ఉద్యోగులందరూ మరలా పద్మాచారి ని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు . పద్మాచారి 62 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మాసబ్ ట్యాంక్ లో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ మెస్ లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో శ్రీ మఠం రవీంద్రకుమార్ తెలంగాణ ఉద్యోగుల సంఘము రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కొతలాపూర్ గ్రామం లో జన్మించిన పద్మచారి గారు విద్యార్థి దశ నుండి సామజిక స్పృాఎహ కలిగి ఉన్నారు. ఎక్కడ అన్యాయం అనిపించినా న్యాయం జరిగే వరకు పట్టు పట్టి న్యాయం జరిగే వరకు పోరాటం చేసే తత్వం ఉన్నవాడు...అని కీర్తించాడు

## ఆధ్యాత్మిక సాధనపై శిక్షణ...



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ఆధ్యాత్మిక విశ్వగురువు సైంటిఫిక్ సెయింట్ గురు విశ్వస్ఫూర్తి ఆశీస్సులతో విశ్వగురు పౌర్ణమిని పురస్కరించుకుని స్ఫూర్తి కుటుంబం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రస్థాన సాధన, ఉచితాసన, ప్రాణాయామ,ధ్యాన సాధన శిక్షణ కార్యక్రమాలు మూడురోజుల పాటు నిర్వహించారు. ప్రఖ్యాత రచయిత్రి (స్ఫూర్తి కుటుంబసభ్యులు) శైలజామిత్ర హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ధ్యానం పట్ల ఆధ్యాత్మికత, మానవతీయలపై ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శైలజామిత్రను ఆత్మీయంగా సత్కరించారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి : వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : జగజ్జనని జగన్మాత ఎల్ల లోకాలనేలుతున్న ఆదిపరాశక్తి ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా కూకట్ పల్లి లోని గ్రామ దేవత ఏడు గుడిల శ్రీ పోచమ్మ తల్లి ఆలయం నందు నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాల్లో అమ్మవారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి ఒడిబియ్యం బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజేశ్వరరావు దంపతులను ఆశీర్వదించి, ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ అమ్మవారి చల్లని ఆశీర్వాదంతో ప్రతి ఏటా కుటుంబ సమేతంగా బోనం సమర్పించడం జరుగుతుందని అన్నారు.దేశ ప్రజలందరూ కూడ సుఖసంతోషాలతో ఆనందంగా ఆరోగ్యకరంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగింది అని తెలియజేశారు.

# భారీగా రసాయన వ్యర్థ జలాలు విడుదల

- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ముసుగులో ప్రజాఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న పరిశ్రమలు
- వ్యర్థ జలాల విడుదలను పరిశీలిస్తున్న టాస్క్ ఫోర్స్ బృందం
- భూమి,వాయు కాలుష్యాలతో ప్రజలు సతమతం
- పిసిబి అధికారులకు ఫిర్యాదు





జిన్నారం మేజర్ న్యూస్:ఏమాత్రం నిబంధనలను పట్టించుకోకుండా ఇష్ట రాజ్యాంగ పరిశ్రమల రసాయన వ్యర్థ జలాలను భారీ స్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ముసుగులో,ప్రధాన కాలువల ద్వారా బహిరంగ ప్రదేశాల్లోకి విడుదల చేయడంపై పారిశ్రామిక వాడ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిన్నారం మండలం గడ్డపోతారం, కాజిపల్లి పారిశ్రామికవాడలోని కొన్ని పరిశ్రమ యజమాన్యులు ప్రజాఆరోగ్యాన్ని దెబ్బతీసే విధంగా పరిశ్రమ లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నుంచి, ప్రధాన కాలువలోకి నేరుగా బహిరంగ ప్రదేశాల్లోకి రసాయన వ్యర్థ జలాలను విచ్చలవిడిగా భారీ స్థాయిలో విడుదల చేయడంపై జేఏసీ కమిటీ సభ్యులు గమనించి పిసిబి అధికారులకు, సమాచారం అందించారు.పరిశ్రమలు పర్యావరణ నిబంధనలను బేఖాతరు చేస్తూ పరిశ్రమలు యజమాన్యులు నిర్లక్ష్యంగా ప్రజారోగ్యాన్ని భద్రతను భూమి,వాయు కాలుష్యంతో తీవ్ర స్థాయిలో దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని పారిశ్రామిక వాడ ప్రజలు జేఏసీ కమిటీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే భూగర్భ జలాలు పూర్తిగా కాలకూట విషంలా మారాయని, మానవ మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎలాంటి వర్షం లేకున్నా,ఇలా వర్షం కురిసినప్పుడల్లా పరిశ్రమ యజమాన్యులు ఇదే తీరుగా బహిరంగ ప్రదేశాలను కలుషితం చేస్తూ ప్రజా ఆరోగ్యాలను దెబ్బతీస్తున్నారని దీనిపై సంబంధిత అధికారులు విచారణ జరిపి పరిశ్రమల యజమాన్యుల పై చర్యలు తీసుకోవాలని కాజిపల్లి గ్రామస్తులు జేఏసీ కమిటీ చైర్మన్ దండే రమాకాంత్ డిమాండ్ చేశారు. సమస్యపై ఎన్నిసార్లు విన్నవించిన పిసిబి అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారని జేఏసీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.కాలుష్య నివారణకు తాము చేస్తున్న పోరాటం మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా ఈ వ్యవహారంపై జేఏసీ కమిటీ సభ్యులు పిసిబి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జేఏసీ సభ్యులు, టాస్క్ ఫోర్స్ బృందం,అరికల మహేష్,నాగరాజు, అరికల నరేష్ , గ్రామస్తులు, స్థానిక పోలీసులు, పాల్గొన్నారు.

# మెప్మా అధ్వర్యంలో మహిళలకు అవగాహన కల్పించిన మేప్మా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ హన్మంతరెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక పురపాలక సంఘంలో గురువారం మునిసిపల్ చైర్ పర్సన్ వనిత భూమి రెడ్డి కమిషనర్ రమేష్ కుమార్ అద్వర్యం లో మెప్మా మహిళా శక్తి కార్యక్రమం అమలు తదితర అంశం ల పై పట్టణం లో మెప్మా స్లం సమాఖ్య ప్రతినిధులు రిసోర్స్ పర్సన్ లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెప్మా సిద్దిపేట జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ హన్మంతరెడ్డి హజరు అయి మాట్లాడుతూ పట్టణంలోని మహిళలు వారికీ ఆసక్తి గల రంగాలలో వ్యాపార పరంగా అభివృద్ధి చెందుటకై వారికోసం ప్రత్యేకంగా వివిధ బ్యాంక్ ల నుండి నిధి నుండి ఋణాలు రూ. 1లక్ష నుండి 20 లక్షల రూపాయల వరకు మంజూరు చేయం జరుగుతుందని తెలిపారు .దీని ద్వారా వారు ఉపాధిని పొందడం తో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యేటట్టు మెప్మా ముఖ్య పాత్ర వహిస్తుందని తెలిపారు. దీనికోసం మహిళలు తమ తమ స్లం సమాఖ్యలో దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఓ రేణుక స్లమ్ సమాఖ్య అధ్యక్షులు ఆర్ పి లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతుల కుటుంబాలకు ఆదుకుంటాం

కుటుంబ సభ్యులకు మంత్రి దామోదర హామీ



అందోల్ మేజర్ న్యూస్ : యువకులు దుర్మరణం చెందడం తనను తీవ్రంగా కలిచి వేసిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మంత్రి మృతుల కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా పూర్తిస్థాయిలో తీసుకుంటామని హామీ ఇచ్చారు. పుల్కల్ మండలానికి చెందిన ముగ్గురు యువకులు మృతి చెందిన ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంగారెడ్డి వద్ద 161 వ జాతీయ రహదారిపై ఆందోల్ నియోజకవర్గంలోని పుల్కల్ మండలం గంగోజుపేటకు చెందిన సందీప్, నవీన్, గొంగులూరు గ్రామానికి చెందిన అభిషేక్ లు కంది అక్షయపాత్రలో పనిచేస్తున్నారని, ఈ ముగ్గురు యువకులు బైక్ పై డ్యూటీకి వెళ్తున్న క్రమంలో వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందడం బాధాకరమన్నారు. మృతి చెందిన యువకులకు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటనే పోస్టుమారం నిర్వహించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆదేశించారు.

# 28 నుంచి మంబాపూర్‌లో అలీ అబ్బాస్ జాతర




గుమ్మడిదల మేజర్ న్యూస్:పంబాపూర్ గ్రామంలో అలీ అబ్బాస్ జాతర ఉత్సవాలను ఈ నెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.28వ తేదీ అలీ అబ్బాస్ సవారి, 29వ తేదీ జాతర, 30వ తేదీ నిమజ్జనం కార్యక్రమాలను మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.హిందూ ముస్లిం సఖ్యతకు నిదర్శనంగా నిలిచే అలీ అబ్బాస్ జాతర ఉత్సవాల్లో ఉమ్మడి మండలంలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శించుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పద్మ కొండల్ రెడ్డి కోరారు.

# పోచమ్మ ఆలయంలో గోదావరి అంజిరెడ్డి ప్రత్యేక పూజలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో గురువారం పోచమ్మ తల్లి బోనాల పండుగ ఉత్సవాలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పోచమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ వ్యాప్తంగా పోచమ్మ తల్లి మాతను కొలుస్తూ బోనాల ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాజిరెడ్డి, నరసింహారెడ్డి పల్నాటి శ్రీనివాస్, రమేష్, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణానగర్ కాలనీ ఏల్లమ్మ గుడి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని శ్రీ కృష్ణానగర్ కాలనీ ఎల్లమ్మ గుడి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎల్లమ్మ గుడి ఆలయం సభ్యులు కొంసేపల్లి రాజు ఓంకార్ అప్పి యాదవ్ బబ్లు ముదిరాజ్ రజనీకాంత్ రాజు యాదవ్ వార్డు కౌన్సిలర్ గుండు రవి తదితరులు పాల్గొన్నారు. పోతరాజుల విన్యాసాలు యోగినీల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.